# తేలు బాధ

వీరయ్య, శేషయ్య, రామసుబ్బయ్య, లోకయ్య నలుగురు అన్నదమ్ములు. వీరంతా సమిష్టిగానే ఉన్నారు. పెద్దవాళ్లు ముగ్గురికీ పెళ్ళిళ్ళయ్యాయి వీరు తండ్రి మిగిల్చిన నాలు గెకరాల భూమినీ సమిష్టిగానే సేద్యం చేసుకొంటున్నారు.

అన్నదమ్ముల్లో చిన్నవాడైన లోకయ్య చిన్నప్పట్నించీ, చదువూ, సంధ్యా లేక అల్లరిగానూ గారాబంగానూ పెరిగి పెద్దవాడయ్యేడు పని ఉన్నా, లేకపోయినా ఇంటిదగ్గిరే ఉండి అల్లరిచేస్తూ, పిల్లలతో ఆడుతూ కూర్చుండేవాడు, లోకయ్య

ఒకరోజున అన్నదమ్ములు లోకయ్యను కూడా పొలంలో పని చేయడానికి తీసుకపోయేరు. పొలంలో పని చాలా కష్టమనిపించింది లోకయ్యకు. అలాగే ఒక వారం రోజులు పనిచేశాడు ఒక రోజున పొలంలో నడిచి వెసుతూంటే ఒక తుప్పప్రక్కనుంచి తేలు కుట్టింది "బాబోయ్" అని బాధపడుతూ లోకయ్య క్రింద పడ్డాడు. అన్నలు ఇంటికి పొమ్మన్నారు. "పోలేను, బాబోయ్" అన్నాడు లోకయ్య శేషయ్య తీసుకువెళ్ళి ఇంటిదగ్గిర పడేశాడు. లోకయ్యకు, ఆరాత్రి బాధ తగ్గడంచేత బాగానే నిద్రపట్టింది. పొద్దుట లేచాడు నీరసంగా ఉన్నాడు. ఆవేళ అందరితో బాటే పొలం వెళ్లలేదు లోకయ్య, తేలు బాధతో.

ఆవాళ తల్లిని "బస్తీకి పోతాను ఆటలాడే, మాటలాడే, పాటలాడే బొమ్మలు చూస్తాను, డబ్బులీయవే" అన్నాడు లోకయ్య

"నాదగ్గిరెక్కడిది? మీ అన్నలనడిగి పుచ్చుకొని వెళ్లు" అన్నది తల్లి.

"నువ్వివ్వకపోతే, ఆ నూతిలో పడతాను, పాపయ్యగారి నూతిలో" అని లోకయ్య పరుగెత్తాడు తల్లి కూడా ఏమవుతాడో నా కొడుకు అనే ఆత్రంతో వెనుకనే వెళ్ళింది లోకయ్య నూతిదగ్గర ఉన్న ఒక పెద్దరాయి నూతిలో పడవేసి ఏం జరుగుతుందో అని ప్రక్కనున్న చెట్టెక్కి కూర్చున్నాడు

"అయ్యో! నాకొడుకు నూతిలో పడిపోయాడు! రండి బాబోయ్! తియ్యండి పైకి!" అని బిగ్గరగా గోల పెట్టసాగింది చుట్టుప్రక్కల జనమంతా పోగయ్యేరు. ఒకడు పొలంలో ఉన్న అన్నలకి కబురు చెప్పడానికి వెళ్లేడు వీళ్ళంతా నిచ్చెన లేసుకొని నూతిలోకి దిగేరు ఎక్కడా దొరకలేదు "నీ కొడుకు దీనిలో పడలేదు" అని చెప్పారు.

'అయ్యో బాబు! ఇలాగే వచ్చేడు, దీంట్లోనే పడ్డాడు" అన్నది తల్లి కొందరు "మాకు చప్పుడు వినిపించింది దీనిలోనే పడివుంటా" డన్నారు కొందరు "కూరుకుపోయేడేమో" నన్నారు నూతిలో దిగిన వాళ్లు "దీంట్లో 'పడలే" దన్నారు, కొందరు "అసలు కారణ మేమి" టన్నారు.

"అయ్యో! నా కొడుకా" అంటూ రాగాలు మొదలుపెట్టింది ఎలాగయితే ఆవిడని ఇంటికి చేర్చారు అన్నలుకూడా వచ్చేరు. వీడిజాడ లేదు చివరికి లోకయ్య ఈసా రేమంటుందో గదా! అను గుదాం అనుకొని బయలుదేరాడు. పెద్దన్నకు సంగతంతా తెలిసింది. ఇంటికి చేరాడు లోకయ్య.

"అయితే ఈ సారిస్తావా? ఇయ్యవా?" అన్నాడు, లోకయ్య తల్లిని

"ఆ ఇస్తానుగా" అని ప్రళయ

ఓ. రాజా రామమోహనరావు

# తెలిసింది

**వేమరాజు నరసింహారావు**

సాయంత్రం నాలుగున్నరకి చందూ బడినుంచి యింటికి రావడంతోటే, పుస్తకాల సంచీ మంచంమీద పడేశాడు. అమ్మ యింకా టిఫిన్ తయారుచేస్తోవుంది.

నాన్నగారి టేబుల్ ముందు కూర్చున్నాడు. ప్రక్కనే వున్న ఒక స్కేలుతీసి, ఎర్ర సిరాలో కలంముంచి కాస్సేపు "అర్డర్లు" వేసేశాడు. అద్దుడు పాడ్‌తో ఒకసారి అద్ది, సరిచూసుకుని, సంతృప్తిపడ్డాడు. కుర్చీకి చేర్లబడి కూచుని, అలవాటుప్రకారం ఎడమ బొటనవ్రేలు నోట్లోకి పోనిచ్చాడు.

ఎడమ బొటనవ్రేలు చూడగానే ప్రొద్దుటి నొప్పి జ్ఞాపకం వచ్చింది. ఎప్పుడూ గోపన్నయ్య ముందుగా వచ్చి ఫ్రంట్ సీట్‌లో కూర్చుంటాడు వాడికి అది రిజర్వ్ అయినట్లుగా. అందుకని, యివాళ వాడికంటే ముందు తను వెళ్ళి ఫ్రంట్ సీట్‌లో కూర్చుని, వాడు రాగానే తలుపు తీశాడు. అది హఠాత్తుగా పడిపోయింది. తన వేలు అందులో యిరుక్కుపోయి చాలా నొప్పెట్టింది. నెత్తురయితే రాలేదు కాని - గోపన్నయ్య కావాలని నొక్కేసివుంటాడు తన వేలుని. లేకపోతే తన వేలు పట్టుకుని వెంటనే ఎందుకు రాస్తాడు? చెల్లి తనేచూడకుండా తలుపు వేశానని తరవాత ఒప్పుకుందనుకో! అయితేమాత్రం? గోపిగాడే తన వేలు నొక్కించివుంటాడనే అనుమానం పోలేదు. వాడికి తగినశాస్తి చెయ్యాలి.

ఆఁ - గోపన్నయ్య మొన్న రెండు పావురాల్ని తెచ్చి పెంచుతున్నాడు. ఒకటి తెల్లది. రెండవది గోధుమ రంగుది. ఒక కుండకు కన్నాలు పొడిచి అందులో వాటిని పెట్టి జాగ్రత్తగా పెంచుతున్నాడు. అందులో ఒకదాన్ని వదిలిపెట్టేస్తే సరి! తిక్క కుదురుతుంది అయ్యగారికి — లేకపోతే తన వేలు కారు తలుపులో పెట్టి ఎందుకు నొక్కించాలి?

వెంటనే లేచి, మేడమీదకు వెళ్ళి ఒక పావురాన్ని వదిలేసి వచ్చాడు. అమ్మదగ్గరకు వెళ్ళి, ఆమె యిచ్చిన టిఫిన్ తింటూ కూర్చున్నాడు.

అయిదయేటప్పటికల్లా నాన్నగారు, గోపిఅన్నయ్య వచ్చేశారు. వచ్చి రావడంతోటే తన పావురాల్ని పలకరించడంకోసం గోపీ మేడమీదకు వెళ్లాడు. నాన్నగారు, బట్టలు మార్చుకుంటున్నారు. చందూ గుండె దడదడలాడింది

గోపీ క్రిందకు రావడంతోటే "ఒరే, చందూ" అని పిల్చాడు.

"ఏంటన్నాయ్"అంటూ చందూ బయటికి ఏమీ తెలియనట్లువచ్చాడు.

"ఏరా, నా తెల్లపావురాన్ని ఎవరు వదిలిపెట్టేశారు?" అని అడిగాడు గోపీ

"ఏమో, నాకేం తెలుసు? దాన్ని

---

రుద్రుడిలా కర్ర తీసుకుని వచ్చాడు పెద్దన్న. నీ కింత పనిచేసినందుకు, చితకతన్నాడు. లోకయ్యకు ఇక్కడే కనబడింది బస్తీ.

మర్నాడు పొలంలోకి అంతా యథాప్రకారం వెళ్లేరు. ఇలా నాలుగు రోజులు గడిచాయి. ఒక రోజున టక్కరి లోకయ్యకు దొంగ తేలు కుట్టింది. ఎడమకాలు పైకెత్తి క్రింద పడ్డాడు. ఇంటిదగ్గిర పడేశారు. అక్కడ యమబాధపడ్డ లోకయ్య ఇంటిదగ్గిర ఎడమకాలుకి కట్టుకట్టుకుని పడుకొన్నాడు. వర్షం రావడంచేత అంతా పొలం వెళ్ళకుండా వెనక్కి వచ్చేశారు. నిద్ర పోతున్న లోకయ్యను చూసి ఆశ్చర్యపడ్డారు.

చిన్నన్న ఎడమకాలికట్టు విప్పి కుడికాలికి కట్టాడు. ప్రొద్దుటే లేచాడు లోకయ్య. "తేలుబాధ ఎలా వుందిరా" అని అడిగేరు. కుడి కాలికట్టు చూసికొని కాలుపట్టుకొని "అయ్య బాబోయ్, తేలుబాధ"అని ఏడవడం మొదలుపెట్టాడు. అప్పుడు అర్థమయింది లోకయ్య బాధ అందరికీ. అందరూ ఒక్కసారి ఫక్కుమని నవ్వేరు. అందరిలోనూ చెప్పరాని సిగ్గుకలిగింది లోకయ్యకు, తన రహస్యం తెలిసిపోయినందుకు.

★